Regd No. N. 46 / M. 3817

10262

వెల ఒక అణా

వార్షిక మూల్యం

గోలకొండ కవుల సంచిక రూ.
గయోపాఖ్యానము (ప్రాచీన ప్రతి) } ౪ అ.
ఉచ్ఛలదీయ నాటకము రూ ..
నిజాం రాష్ట్ర పరిపాలనం ౪ :
ధరలన్నీ తగ్గింపబడినవి,
గోలకొండ పత్రికాలయం

గోలకొండపత్రిక

ప్రతి సోమ గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

హిందువుల పండుగలు
కర్త సు. ప్రతాపరెడ్డి
౩౦౦ పుటలు ౫ పటాలు
వెల ౧ రూ॥ మాత్రమే.
మేనేజరు గోలకొండపత్రిక

సంపుటము ౧౬ ★ హైద్రాబాదు, దక్కన్. శా. శ. ౧౮౬౩ వృషనం॥ మార్గశిర (౧-౩-౧౩౫౧ ఫ.) గురువారము సంచిక ౬౧



బ్రిటను, అమెరికాలపై జపాను యుద్ధప్రకటన

మలయా, తాయిలాండులపై జపాను సేనల దండయాత్ర

ఫిలిప్పైను దీవులపై విమానాల దాడులచే ఘోర నష్టములు

రెండు అమెరికను నౌకలు మునిగినవి, ఒక అమెరికను నౌక పట్టుకొనబడియుండును

తాయిలాండు జపానుకు లొంగినది

రష్యా పోలెండుల ఒడంబడిక

రష్యాతరపున స్టాలిన్ మా టోవుగారలును పోలెండుతరపున ప్రవాసియైన పోలెండు ప్రధాని సికోర్స్కీ గారును కలిసి డిసెంబరు ౫వ తేదీని ఒడంబడికపై దానిని కుదుర్చుకొనినారు. అందులో ముఖ్యములైన షరతులున్నవి- [౧] రష్యా పోలెండులు బ్రిటను మున్నగు రాజ్యాలతో కలిసి అమెరికా సంయుక్త రాజ్యసహాయముతో జర్మనీ శత్రువులపై విజయము కలుగునంతవరకు యుద్ధము సాగింతురు- (౨) రష్యాలో పోలిషు సేనలు రష్యాసేనలతో కలిసి పోరాడును- శాంతి ఏర్పడినతర్వాత ఈ రెండు రాజ్యములును కుదుర్చుకొన్న ఒడంబడికకు బద్ధములై మైత్రితో మెలగగలవు- (౩) యుద్ధము విజయాన్వితముగ ముగిసి హిట్లరు సంబంధమైన దోషులకు తగినశిక్ష విధించిన తర్వాత న్యాయమైన స్థిరశాంతి ఏర్పాటుచేయవలెను- ఇందుకు ప్రజాస్వామిక దేశములన్నిటిని క్రొత్తరకపువ్యవస్థయందు సమ్మేళనము చేయవలెను- అట్టి సమ్మేళనముచే ఏర్పడిన సంస్థ అట్టి అన్ని రాజ్యముల ఐక్యమున బలము సంపాదించి అంతర్జాతీయ శాసనము అమలు జరుగునట్లు చేయవలెను ఇవి ముఖ్యమైన షరతులు- ఈ ఒడంబడిక పత్రముపై డిసెంబరు ౪వ తేదీన సంతకములు చేయబడినవి.

మంచుకో సరిహద్దు సంఘర్షణలు

మంచుకో సరిహద్దుగడ్డ జపాను సైనికులకు రష్యా సైనికులకు డిసెంబరు ౩వ తేదీన సంఘర్షణ జరిగినది. మంచూకో ఈశాన్యభాగమందు [illegible] రష్యా సైనికులిద్దరు [illegible] జపానీయులు [illegible] చంపి [illegible] తర్వాత మంచూకో జపాను ప్రతినిధి ప్రభుత్వము రష్యాప్రభుత్వమువద్ద ఈ విషయమై తమ ఆక్షేపణను తెలియజేయుపత్రమును పంపినది- డిసెంబరు ౨వ తేదీ రాత్రి [illegible] నదిగట్టున ఆవల మంచుకో సరిహద్దువద్దనుండి జపాను సైనికులపై రష్యాసైనికులు [illegible] దెబ్బలు వేసిరట, జపానువారలు అందుమీదట ఎదురుదెబ్బలను తిని ఒకరష్యాసైనికుని చంపిరట ఇవన్నీ జపానునుండి వెళ్ళినవార్తలు- రష్యాతో కయ్యానికై జపాను సాకును వెదకుచున్నదిగా తోచుచున్నది.

జర్మనీవారి అనుచరులపై బ్రిటను యుద్ధ ప్రకటన

బ్రిటీషు ప్రభుత్వపక్షమున పోయిన శని బుధ [illegible] తేదిన [illegible] ఫిన్లాండు ప్రభుత్వమువారికి ఒక సందేశమును [illegible] డిరి- అందులో ఫిన్లాండు యొక్క సరిహద్దు ౧౯౩౯ లో ఏట్లుండినదో అంతవరకే ఫిన్లాండువారు తృప్తిపడవలెనని యు దానిని దాటిపోయి రష్యా భూమిని సంపాదించుటకై యుద్ధము చేయరాదని యు, అట్లు మానినచో ఈ యుద్ధము జరుగుచున్నంతకాలమే గాక, యుద్ధము ముగిసినతర్వాత శాంతి స్థాపనసమయమునకూడ ఫిన్లాండును శత్రుదేశముగా భావించెదమని యు బ్రిటీషు ప్రభుత్వమువారు హెచ్చరిక చేసియుండిరి ఫిన్లాండు ప్రభుత్వమువారు ఈ హెచ్చరికను నిర్లక్ష్యము చేసినందువల్ల బ్రిటీషు ప్రభుత్వమువారు నవంబరు ౨౯వ తేదీన ఫిన్లాండు ప్రభుత్వమువారికి అంత్యసందేశము నొకదానిని పంపిరి- డిసెంబరు ౫వ తేదీ అర్ధరాత్రిలోగా ఫిన్లాండు సేనలు [illegible] ఫిన్లాండు [illegible] ఎచటనుండినను రష్యా భూమిని ఖాళీచేయనిచో బ్రిటను ఫిన్లాండుతో యుద్ధము చేయుచున్నట్లు ప్రకటించగలమని ఆ మూలో తెలియజేయబడినది- దానికి ఫిన్లాండు నుండి పెట్టిన గడువుదాటినతర్వాత ఒకగంటసేపటికి జవాబువచ్చెను- అందులో ఏమి ఉద్దేశము తెలియజేయలేదు గాని ఆ సమాధానము బ్రిటనుకు సంతృప్తికరము కాదని మాత్రము ప్రకటిత మైనది- అందుచే బ్రిటను ఫిన్లాండుతో యుద్ధములో ఉన్నట్లు ఇప్పుడే చదవబడియున్నది

బ్రిటీషు ప్రభుత్వము హంగరీ రుమేనియాలకు కూడ [illegible] తేదీన అంత్యసందేశములను ఫిన్లాండుకువలెనే పంపియుండెను- అనేకమాసాలనుండి హంగరీ వారలు జర్మనీకితోడ్పడుచు బ్రిటను మిత్రమైనరష్యాపై యుద్ధము సాగించుచున్నారని యు డిసెంబరు ౫వ తేదీ అర్ధరాత్రిలోగా ఇట్టి చర్య మానినచో హంగరీతో బ్రిటను యుద్ధములో నున్నట్లు ప్రకటించబడునని యు హంగరీకి పంపబడిన అంత్యసందేశములో నున్నది- దీనికి హంగరీనుండి జవాబేరాలేదు- అందువల్ల ఇపుడు హంగరీతో కూడ బ్రిటను యుద్ధములో నున్నట్లే భావించవలెను

డిసెంబరు ౫వ తేదీనమాత్రము హంగరీ ప్రధాని బార్డోసీ గారు హంగరీశాసనసభయందు ఉపన్యసించుచు బ్రిటనుతమ దేశముతో యుద్ధములో నున్నదని చెప్పిరి- బ్రిటీషు అంత్యసందేశమును త్రోసివేసినామని చెప్పిరి- జూను ౨౨వ తేదిన రష్యావారలు తమపట్టణములపై బాంబులు వేసినందువల్ల తాము జర్మనీతో చేరి ఆత్మరక్షణకై [illegible] గావించుకొనుటకై నిశ్చయించుకొంటిమని బ్రిటీషు అంత్యసందేశము తమదేశీయులకు ఆగ్రహము కలిగించ గలదని చెప్పిరి.

రుమేనియా ప్రభుత్వమునకు బ్రిటను పంపిన అంత్యసందేశము హంగరీకిపంపినదానివంటిదే రష్యా యుద్ధమునందు రుమేనియను విరమించి నీస్టర్ నదివరకు రుమేనియా సేనలను వెనుకకుచేర్చవలెనని [illegible] బ్రిటను [illegible] రుమేనియాతోను బ్రిటను యుద్ధములో నున్నట్లు ఇప్పుడే చదవబడియున్నది.

బ్రిటనులో ఈమూడుదేశాలవారలు కొందరున్నారు వారలను ఇటుపై శత్రుదేశీయులనుగా భావించెదరట, బ్రిటనుకేటుకనడామాడ, బ్రిటీషు సామ్రాజ్యములో చేరినట్టి కారణముచేత, [illegible] ఫిన్లాండుతో యుద్ధములోనున్నానని ప్రకటించినది ఈ ప్రకటనను చేసినకనడాప్రధాని ఆస్ట్రేలియా, న్యూజిలండు దక్షిణాఫ్రికా దేశములు కూడ ఇట్టిపనిచేసేయగలవని ప్రకటించిరి.

నెదర్లాండులో అమెరికా సంయుక్తరాజ్యపు సంబంధముకూడమారినదనియే చెప్పవచ్చునాయని అమెరికా సంయుక్తరాజ్య విదేశాంగ శాఖమంత్రి కార్డెల్ హల్ గారి వసుగ గావారు ఏమాహ ద్వీపేడని డిసె ౨వ తేదిన చెప్పినారు, కాని అమెరికా ప్రభుత్వశాఖవారు అమెరికా రేవులలో ఉండేఫిన్లాండు ఓడలను అమెరికా రక్షణక్రింద చేర్చుకలసినదనితమసముద్రతీరరక్షకాధికారులకు ఆజ్ఞ ఇచ్చినారు

ఈఫిన్లాండు హంగరీ రుమేనియాలు జర్మను చెప్పుచేతలలో ఉన్నట్లే చెప్పవచ్చును, ఈదేశములు బ్రిటనుకు చాలదూరములో ఉన్నట్టివి ఈదేశములపైకి ప్రత్యక్షముగ బ్రిటను తనసేనలనుపంపించునో లేక వినూతనాలమామూలుగ చేయునో ముందుగాని తెలియదు.

జపాను

అమెరికా సంయుక్త రాజ్యప్రధానగరమగు వాషింగ్టనులో జపానునుండి ప్రత్యేకముగాపంపబడినరాయబారియు వాషింగ్టనులో సాధారణముగా ఉండు జపానీరాయబారియు అమెరికా విదేశాంగమంత్రియగు కార్డెల్ హల్ గారితోను, అధ్యక్షుడగు రూజ్వెల్టుగారితోను పసిఫిక్ ప్రాంతమందు జపానుయుద్ధచర్యలుచే యకుండ ఉండవలెనని అమెరికా అంగీకరించవలసిన షరతులేట్టివి అనువిషయమై సంభాషణలను ఒకవైపు చేయుచున్న సమయమందే, ఇంకొకవైపున జపానీయసైన్యశాఖవారు ఇండోచైనాలోను గతమహాయుద్ధము ముగిసినతర్వాత జపానుపోషణక్రింద వదలబడిన దక్షిణ సముద్రద్వీపులయందును సేనలను ఎక్కువగా చేర్చుచున్నట్లు రూజ్వెల్టుగారికి తెలిసినది అందువలన రూజ్వెల్టుగారు ఈసేనలచేర్పుచర్యకేమికారణమో తెల్పవలెననియు అది తెలియునంతవరకు జరుగుచున్న సంభాషణల నిర్ణయము కొంతకాలము ఆగియుండునని యు జపానుప్రభుత్వమువారికి వ్రాసిరి దానికి జపాను ప్రభుత్వమునుండి వచ్చిన జవాబు రూజ్వెల్టుగారికి డిసెంబరు ౫వ తేదిన అందజేయబడినది ఇట్టిదని తెలియవచ్చినది చైనావారు ఉత్తరపు సరిహద్దువైపు నుండి ఎక్కువ సేనలు దండిపోవుచున్నట్లు లక్షణములు కనిపించినందువల్ల, ముందుజాగ్రత్తగానుండుటకై ఇండోచైనా ఉత్తరభాగమందు తమసేనలను కొద్దిగా బలపరచితిమని యు, అందుకై ఇండోచైనాదక్షిణభాగమందలి సేనలస్థానములయందు కొన్ని మార్పులుచేయబడినవనియు, అంతేగాని తాము ఇండోచైనావారితో చేసికొనియున్న ఒడంబడికకు విరుద్ధముగ నేమియుచేయుటలేదనియు జపానుప్రభుత్వమువారిసమాధానము ఈసమాధానము సంతృప్తికరముగ లేదని అమెరికాప్రభుత్వము భావించినట్లున్నది అందువల్ల ఈసంభాషణలు తెగదెంపు చేయబడినవి కాలేదని నేరమునుఅమెరికా నుండి తప్పించుకొనుటకైనను ఉపయోగించుననియెంచి రూజ్వెల్టుగారు డిసెంబరు ౬వ తేదీన జపానుచక్రవర్తికి నేరుగా ఒక సందేశమును పంపించినారు. కార్డెల్ హల్ గారు నవంబరు ౨౬వ తేదీన అమెరికా జపానువారితోను [illegible] [illegible] డిసెంబరు ౭వ తేదీనాటివర్తమానములో [illegible] అయితేమొత్తముమీద అమెరికా వారి షరతులను, జపాను కోరుచున్న దానికిని

గాక అంతరమున్నట్లు జపాను ప్రభుత్వాధికారులలో కొందరు నవంబరు ౨౭వ తేదీన చెప్పినారు అమెరికాతో జపానువారల సంభాషణలు బాధా ప్రవిఫలములైనటులే భావించవచ్చునని కొందరు వీటినిగురించిన సమాచారాలను పరిశీలించువారు చెప్పినట్లు డిసెంబరు ౫వ తేదీనాటి వార్తలలో వచ్చినది.

జపానుపత్రికల డిసెంబరు ౫వ తేది నాటిసంచికలలో అమెరికాపై కారాలు, మిరియాలు నూరబడినవి వాషింగ్టనులో జపాను ప్రత్యేక ప్రతినిధి మాత్రము "ఉభయదేశాలమధ్య సంభాషణలు సాగుచునేయుండగలవనియే నాయాశయని డిసెంబరు ౫వ తేదీన పత్రికలవారలతో చెప్పినారు ఈవిధముగా జపానువారివర్తన 'లివర్పూల్ డెయిలీపోస్టు' అను బ్రిటీషుపత్రిక గవా చెప్పినట్లు, "వాషింగ్టనులోమాటలు ఇండోచైనాలో క్రియ" అనునట్లున్నందువల్ల డిసెంబరు ౬వ తేదిన బ్రిటీషుపత్రికలు అనేకములు జపాను తానుచేయు చుండే యుద్ధక్రియలకు తగిన అవకాశములభించుటకై అమెరికా బ్రిటనులమాటే కన్నపరుస్తాన్నాలను నమ్మి చేయుచుండవలెనని మాటలతో ఒకవైపు కాలయాపన చేయుచున్నదని అభిప్రాయము నిచ్చినవి- కాని జపానుయుద్ధచర్యలు నేడారంభించినచో అది ఎటువైపు ప్రయాణము సాగించునో ఎవరును నిర్ధారణగ చెప్పలేరు, తాయిలాండు మీదికా, చైనాలోని యూనాను రాష్ట్రము మీదికా లేక రష్యామీదికా ఇవన్నియు తీరవలసిన దేమనుమే- అందువల్ల ఎవరిజాగ్రత్తలు ఎవరికేకైనంతవరకువారలు చేసికొనుచున్నారు. ఆయుతాయిలాండువారికి విమానములు మున్నగు యుద్ధపరికరములసంపత్తి ఏమియులేక అమెరికా నుప్రార్థించినారు- విమానదాడులుజరిగినచో ప్రజలనువాటినుండి రక్షించుట, శత్రుగూఢచారుల చర్యలను నిరోధించుట మున్నగు తమచేతనైన ఏర్పాట్లను ప్రారంభించిచేసికొనుచున్నారు- సింగపూరుకు కొన్ని బ్రిటీషునౌకలును, [illegible] రెండు అమెరికనునౌకలును చేరినట్లు డిసెంబరు ౧-౨-౩ ౪-౫వ తేదీలలో వార్తవచ్చినది- డిసెంబరు ౬వ తేదిన సింగపూరులో స్థల, జల, వాయుచరసేనలు ఉద్యోగులు సెలవునుండి రప్పించబడినారు- మానిలాలోవుండవలసిన అవసరములేని ప్రజలు నగరమునుండి వెంటనే వెడలిపోవలెనని కోరబడి

౧౦ వ పేజి చూడుడు

నిజాం రాష్ట్ర

4వ పారిశ్రామిక ప్రదర్శనము

బాగే ఆమాలో

17 బహిమన్ 1351 నుండి 15 యిస్పందార్ 1351 ఫ వరకు
1 జిలాహేజ్ 1360 హి. నుండి 19 జిలాహేజ 1360 హి వరకు

పరిశ్రమ ప్రదర్శనము—ఆర్థిక మహాసభ
కోళ్ళ, ఫలములప్రదర్శనము—మనోరంజక
మిగు వినోదములు—బిడ్డలప్రదర్శనము

మరియు

లలితకళల ప్రదర్శనము

ప్రదర్శనమునందు స్థలము ఏర్పాటుచేసుకొనుటకు ఆఖరుదినము

16 బహిమన్ 1351 నిర్ణయము చేయబడినది

ఈ తేది తరువాత దరఖాస్తుచేయువారు
అలస్యపుఫీజు చెల్లించ వలయును.

వివరములకు.—

మజిలిస్ నుమాయిష్ మాఫీకమిటీ
(మ. ఘ. వ. నిజాం ప్రభుత్వ కంపెనీల చట్టముయొక్క 26 నిబంధనను
పరించి రిజిష్టరు చేయబడినది-

దేశీ సుప్రవర్ధన కార్యాలయము
20 మోజం బిల్డింగ్, హైద్రాబాదు దక్కన్.

బలహీనమైన బిడ్డలకు
డొంగ్రే
బాలామృతము
పుష్టియున్ను, బలమున్ను,
ఆరోగ్యము నిచ్చును

"ఈశ్వర్సు కుమరిద"

స్త్రీలకు కలుగు బుతుశూల, బహిష్టికాకుండుట, అకాలబహిష్టి, మైల జాస్తిగాను తక్కువగాను పోవుట, సంతానహీనత, ఎర్రకుసుమ, తెల్లకుసుమ, గర్భము పోవుచుండుట, గర్భాశయము తనస్థానమునుండి తప్పినపుడు కలుగుబాధలు, గర్భసారావముచే కలుగుదోషములు నడుమునొప్పి, కాళ్లులాగుట, హిస్టీరియాను కుదుర్చును. నూతికానొప్పినిపోగొట్టును. గర్భాశయవ్యాధుల నన్నిటిని తగ్గించి ఆరోగ్యమునిచ్చును- 4 ఔన్సుల సీసా 1కి రూ, 1-14-0

ఈశ్వర ఫార్మసి పి. బి. 127 మద్రాసు

ఏజన్సీ-8168, కంగ్సువే, శికిందాబాదు.

మన తరీసేద్యము

౧౯౪౧ సం॥ ౧౧ తేది నాటి గో. ప. (ప సనుసరించిన అభిప్రాయము

౧ బందోబస్తు అధికారులు [illegible] ప్రస్తుతము ఎక్కువగానే యున్నవి- [illegible] వ్యవసాయం చేయువారుండుటచేత భూములు [illegible] సారవంతములై యుండి [illegible] అవశ్యకతగాని [illegible] కలిగియుండడంచేతను, [illegible] బహుమతిగా ఉన్నవి [illegible] సారవంతము చేయుటకంతో [illegible] వ్యయముగావలసినం [illegible] అనుకూలవాతావరణాలేర్పడి [illegible] ఇపుడు ఎక్కువ [illegible] సందేహముండదు-

బ్రిటిష్ ప్రాంతములో చూడలేదు గాని [illegible]

[illegible]

తైబందీలో ఇబ్బందికలుగుటకు [illegible] ఇప్పుడు సర్కారీ [illegible] రైతుల [illegible] ఇబ్బంది [illegible]

౮ [illegible] పంటలు [illegible] ప్రత్యేకించుటచే [illegible] ఇప్పుడున్న పద్ధతికి [illegible] ఆదాయ వ్యయాలు గమనించండి

బావుల క్రింది సేద్యములోని

లాభ నష్టములు

ఆదాయము-

[illegible]

వ్యయము

౧౦ ౦-౦	ఎరువు
౪-౮-౦	విత్తనం
౩-౮-౦	కలుపు
౩-౦-౦	[illegible]
౩ -౦-౦	[illegible]
౧-౦-౦	[illegible]
౫-౦-౦	[illegible]
౧౫-౦-౦	[illegible]
౮-౦-౦	శిస్తు

౭౩-౦-౦ మొత్తంఖర్చు

[illegible]

చెరువుక్రింది భూమి-

ఆదాయము

౧౦౦-౦-౦ [illegible] అనగా [illegible]

౪౧-౦-౦

౫౩-౦-౦ సేద్యగానికిమిగులు

వ్యయము

౧౦- ౦-౦	ఎరువు
౪-౮-౦	విత్తన
౩-౮-౦	కలుపు
౧౮-౦-౦	[illegible]
౮-౨-౦	శిస్తు
౩- ౦-౦	కృత్రిఖర్చులు,

౪౧-౦-౦

[illegible]

వ్యయము

౩౪-౦-౦	[illegible]
౧౮-౦-౦	[illegible]
౧౦-౦ -౦	ఎరువు
౪-౮ -౦	విత్తనం
౩-౮ -౦	కలుపు
౩-౦ -౦	కృత్రిఖర్చులు
౧-౦ -౦	[illegible]

౭౩-౦ -౦ మొత్తంవ్యయం

౧౦౦-౦-౦ [illegible]

౧౩(౦ సేద్యగానికిమిగులు,

[illegible]

ఇట్లు

ఏ. సత్యనారాయణరావు

ప్రొ॥ లక్ష్మీనారాయణగారు

(బొంబాయిలేఖ)

ప్రొఫెసర్ లక్ష్మీనారాయణగారు, ప్రసంగ [illegible] బొంబాయి [illegible]

[illegible]

గుమాస్తా అక్కర లేదు

SITUATIONS VACANT
CLERK WANTED

హార్లిక్స్ నవచైతన్యమును, ధైర్యము కలుగ జేసెను

హార్లిక్స్ సేవించుడు

[illegible]

జి. రఘునాథ్ మల్
బ్యాంకర్
[illegible]
అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసమగు పద్ధతులలో జరుపబడును.
[illegible]

ఖమ్మంమెట్టు వర్తకులపై అభియోగము

[సొ. వి] ఖమ్మంమెట్టు, ౨-౧౨-౪౧

ఖమ్మంమెట్టు వర్తకసంఘసభ్యులపై పోలీసువారు ప్రభుత్వాంతరఖణచట్టం ౨౩-సూత్ర ప్రకారం పెట్టినకేసులో పోలీసుతరఫుసాక్షుల విచారణ జరిగినది అందుసాక్షులవాఙ్మూలములు ఈక్రింద సంక్షేపముగా తెలుపబడుచున్నవి

ఫిర్యాదీకులు యిందిట్లుచెప్పిరి-

ఫిర్యాదీకులు సర్వశ్రీయుతు ౯ం ౧౦ సంఘసభ్యులకు "గ్రతమే పంచాయన్నారు అందులో నగదుకుకూడ ఇవ్వకూడదని లేదనీ, ఖాళ్నావాలేపింధ్వతి తమసంఘంలోలేగనీ అద్దంకి సత్యనారాయణగారి వ్యాపారం అపలేదనీ, సభ్యులతో అరువు ఇవ్వటం అపమని అన్నామనీ, ఇతరులను బాధపెట్టుటకు తమ సంఘంస్థాపించలేదనీ అట్లుబాధించటం తమ ఉద్దేశ్యంకాదనీ తెల్పారు- సోమలవాసుదేవుగారు అద్దంకి సత్యనారాయణగారు అంగికు ముందు అన్ని అమావాశ్యలకు మూతిపైచి రెండు అమావాశ్యలకు తెరలలో స్వయంగా తీసుకొని అమ్మి, ఆ అమావాశ్యమాత్రంతనేతీసి అమ్మటంవల్ల తాముతమ సంఘసభ్యులకు ౧౦ం రెండు సర్వశ్రీయుతులు శిక్షపాపనీ మామిళ్ళరామచంద్రయ్యగాని మరెవరినిగాని వద్దనలేదనీ వంగవీటిరాఘవులుగారు అద్దంకి సత్యనారాయణ దుకాణంతీయాడఅమావాశ్యకుపూర్వం అమావాశ్యలు దుకాణాలుమూసుకొనిచినని దరఖాస్తు సంఘంవారికి యిచ్చారనీ, సంఘసభ్యులు ఖజానుకు ఒకదుకాణం తెరవాలని తీర్మానించారనీ స్వైత ఖరెంలుసమావేశంలో లేవనీ అందులో సరుకుఅరువుకుయివ్వవద్దుఅని తీర్మానించలేదనీ శ్వేత్యఖేల రోజున దాన్ని జారీచేశారనీ తర్వాత ఒకటిరెండు రోజులకువచ్చి అడుగగా అరువుయివ్వము, నగదు యివ్వమన్నామనీ, నగదుయిచ్చి సరుకుతీసుకొని వెళ్లినాడనీ, స్వయంగా అతనువచ్చి నగదుకుసరకు తీసుకొని వెళ్లినాడనీ పోలీసువారు కాగితాలు జప్తుచేసుకున్నతరువాతలాలేదనీ, అతనిని బాధించడం తమఉద్దేశ్యంకాదనీ తమకు వంధూ పొయిాలు వాళ్ళున్నారత్తిడి చేయలేదనీ, చెప్పారు,

పోలీసులతరపు సాక్షులు

పోలీసులతరఫున ఈక్రిందిసాక్షుల వాఙ్మూలములు తీసికొనబడినవి

(౧) మామిళ్ళ రామచంద్రయ్యగారు, "సంఘసభ్యులుకానివారికికూడా సరకుకెం- సర్వశ్రీయుతులు వంపినారు-సంఘసభ్యులంతా అధికారాలుచలాయిస్తుంటే నేను తోలి? బాయ్‌కాటుచేస్తారనే భయంతో సభ్యత్వరుసుమునూ మాత్రం చెల్లించుకుంటూనే ఉన్నాను- ఆ సత్యనారాయణను బాయ్‌కాటుచేసినతర్వాత అతడునావద్దకు కొన్నిఅక్కసంరాగా అసమయంలో అక్కడకువచ్చిన సంఘసభ్యుడు వాసుదేవువచ్చి అతనికిసరుకుయిస్తే అతనికతేసిసఅవుతుందని బెదరించినందున నేను సరుకుయివ్వలేదు' అని చెప్పారు- సంఘపక్షప్రాయవాదులుచేసినఅడ్డుప్రశ్నలకు సమాధానమిచ్చినపిదప మరియొకసాక్షి, రావిచారణ

(౨) కోదాటి నారాయణగారు వాఙ్మూలమిస్తూ సత్యనారాయణను సంఘంఅంతచేసినపిదప అతడు కిర్యనాయిలు దబ్బాకోసం నాదగ్గరకురాగా సోమలవాసుదేవుఅనుయాయినీకివచ్చి సర్వశ్రీయులలోఉన్నప్రకారం అమలు చేయుచున్నారనిరిసోటీసులో "సరుకుఇవ్వకద్దు"అని వున్నందున నేను సంఘమునకుజడిసియివ్వనిమాట యథార్థము "అనిచెప్పినారు-అసమయానికి కాకాంఖ్యా పాహేబు అక్కడనున్నట్లు చెప్పినారు

(౩) బాదిరీసాహెబ్ సాకులంద పోలీసుపటేలు-"ప్రీవది-మామిళ్ళరామచంద్రయ్యగారు చెప్పినదానికనుకూలంగా ఉన్నది- సత్యనారాయణ రామచంద్రయ్యవద్దకు వెళ్లి కొన్నలబ్బా అడుగుతూంటే అదరివిశస్నూన్న సోమల వాసుదేవును "ఇచ్చినట్లయితే నీకూలతేగతి"యని బెదరించుట తానువింటినని చెప్పెను

(౪) గుడిపాటివెంకయ్య (౫) బకెట్లాలీ (మార్కెటు మొహతెమీమ్) ఉపాలకరపుగన్యనారాయణ శ్రీకాళ్ళపీయ్యా వారంగ కీరథదంరయాకూబుగేర్ ౧౦వరదవంకిఫ్రదు ౧౧గోరంరెడ్డివీరయ్య ౧౨ అద్దంకి వెంకటసుబ్బారావుగోపేతుమదాను ౧౪ గాలీను కబుఇనిస్పెక్టరుగార్లవాఙ్మూలాలలో సంఘం సత్యనారాయణను అంతచేయటయేకాకుండా అనేకమంది సాంఘీకులను అనేకవిధాలుగా బాధిస్తూ, అక్రమంగా జుర్మానాలువిధించడం, క్షమ పణపత్రాలు వ్రాయించుమనటం చాలా మితిమీరిపోయ దనియూ చెప్పినారు

ఆర్యసమాజ ప్రచారము

(సొ, వి)

నర్సంపేటఆర్యసమాజమునకు చెందిన మంత్రి సి దుర్గారావుగారు ఉపప్రధాని సి హెచ్ వీరస్వామిగారు, ఉపమంత్రి ఏల్ నరసింహంగారు ఉపాధ్యాయులగు ఎం నారాయణరావుగారు వీరందరు ఆర్యసమాజప్రచారముకొరకై పాఖాలతాలూకాలోని బానోజిపేటకుపోయిరి గం దంగోవిందరావుగారి గృహములో సంధ్యావందనము, ఈశ్వరప్రార్థన భజనలు జరిపిరి తర్వాత మంత్రిగారు విశ్వాసమునుగురించి ఉపన్యసించిరి ఉపాధ్యాయులుకూడ విశ్వాసమునుగురించియే వివరపరచిరి, ఇంకా బాలకులశిక్షనుగురించి మధుమాంసమునుగురించి అనుభవించే కష్టములనుకూడ వివరించి తెలిపిరి అసమయమునందు జనము చాలసంతోషముగావిని ఆనందపరవశులైరి

ఆర్యసమాజస్థాపన

తా॥దేవరకొండలో గుడిపల్లిగ్రామములో మార్గశిర శు॥౧౦ం విజాంరాష్ట్ర ఆర్యప్రతినిధి సభప్రచారకులైన భువనగిరి రామకృష్ణశాస్త్రిగారు స్వామి అంధకారబావిలయ (గ్రంథాలయములో) దాదాపు ఇరువైమంది సభ్యులచే శ్రీమాన్ యన్ అంజనేయులు ఆర్యాగారిఆధ్యక్షతలో సంధ్య, హవనము మున్నగుకార్యక్రమము జరిపి ఈక్రింద నుదహరింపబడినవారలను కార్యక్రమమును నడుపునిమిత్తం ఏకగ్రీవముగా ఎన్నుకొని ఆర్యసమాజమును స్థాపించిరి,

(౧) అధ్యక్షులు యన్ వెంకటరెడ్డిగారు (౨) ఉపాధ్యక్షులు వి శివలింగంగారు (౩) కార్యదర్శి యన్ అంజనేయులుగారు (౪) సహాయకార్యదర్శి యం రాజయ్యగారు (౫) కోశాధికారి వి రామమూర్తిగారు (౬) పుస్తకాధ్యక్షులు యన్ గురుస్వామిగారు

బావిలో శవము

అద్దూరు డైరీ

తా॥నల్లగొండ అద్దూరు గ్రామంలో ఆదివారము ౨౬-౨-౫౧ఫ రోజున ౨౫సంవత్సరముల వయస్సుగల ఒక తెనుగు యువకునిశవము బావిలోనున్నట్లు బంధువులుమాదిపంచనామాచేయించినారు వీపుపైనమగొంతుప్రక్కను గాయము లున్నట్లును ౨చెవులు సగముసగము కోసివేయబడినట్లుగుర్తుంగలవు నకిరేకల్ స్టేషన్ హావులాను౦ది పోలీసుమున్‌షీగారు, కొందరుకానిస్టేబిలు విచ్చేసి కళేబరమును నల్లగొండకు తోలించినారు ఇంతవరకు నిందితుడెవ్వరో తెలియరాలేదు- ఇంకా మున్‌షీగారు తలాషు చేస్తున్నారు

పాఠశాలలలో నిరాడంబరమైన ఏర్పాట్లు

(ఒ వి)

మహబూబునగరం డిసెంబరు ౧

ఉన్నతపాఠశాలకు చెన్నై ఇంగ్లాండునుండివచ్చిన ఉన్నతోపాధ్యాయుడు వచ్చియున్నాడు-ఇంతకుపూర్వము ప్రతిరోజు ఉదయము దైవప్రార్థన బయటిప్రదేశములలో జరుగుచుండెడిది ఇప్పుడు ముందు హాలునే ప్రార్థనహాలుగా మార్చినాడు-విద్యార్థులవాగ్వాదసభలు పూర్వము టేబిల్‌పై అధ్యక్షులు కదికరు కూర్చొనియుండ, బాలురు బెంచీలపైకూర్చొనుచుండిరి ఇప్పుడు జముఖానములు పరిచి క్రింద కూర్చోపెట్టుచున్నారు-ఉపాధ్యాయులు కుర్చీలపై కూర్చుండురు ఇదివీరియొక్క నిరాడంబరమును తెలియచ్చుచున్నది

మార్కెట్‌కు లేడీమోరాడ తెచ్చినారు తక్కినమాడల్, ప్రాథమిక, బాలికా మాధ్యమికము దలగుపాఠశాలలు స్లేటువల్లమూయబడినవి పాఠశాలమూరిలో హరిజనవాడ ముందు కొన్ని స్లేటు కేసులుజరిగినవికాని ఇప్పుడు చెమ్మదిగా తేఱుండి చిన్నబడులకు ఇంకాపికమాసము సెలవిచ్చినారట

సైకిలు విపత్తు

(స్వ వి) సిద్ధిపేట ౨-౩ ౫౧ఫ

ఈగ్రామములో నిన్నటిరోజు పగలు ౫-౩౦కు ఒక వైశ్యబాలుడు (వయస్సు౧౩సం౹లు) పెద్దవీధి నుండి కొత్వాలు సైకిలుయొక్క చాలవేగముగ పోవుచుండెను సైకిల్‌మహాలేగము పోలుం దేశముయందలో (చేసుకేయుకలపిరచ్చెను-అంచుకు ఆక్కడ్వాడు ఒకకొట్టుఅరుగుకుపక్కమీద క్రిందపడెను అరుగుకోప పెదడు కంఠలో గిలిందున (౫) నిమిషములవు డి చనిపోయెను మంత జంగచ్చి పంచనామా చేసుకొనెను-తర్వాత కగంటలవరకు అంత్యక్రియలు జరుపబడెను

శ్రీ హంపీ విరూపాక్షస్వామిగారు

శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపీ విరూపాక్షస్వామివారు యెదలాబాదు జిల్లా బాంసవాడాకో శివుని గ్రామంలో ది౧-౧౨-౧౯౪౧ మొదలు ది౩-౧౨-౧౯౪౧వరకు దత్తజయంతి జరుపుచున్నారు తదుపరి మైసాలప్రాంతం వెళ్ళగలరు

లంచమునకై శిక్ష

పోయిన గురువారము బహిరంగ ౧౩ తేదిన నిజాంటుపాళ్ళకు చెందిన ఒకటప్పాలవానునుండి అయిదురూపాయిల లంచముపట్టినమదోషమునకై ఒకజమాదారు ఉద్యోగమునుండితొలగించబడినాడు-అటప్పాలవాను తన నాజమేదారు లంచమునకై బాధించుచుండెనని పోస్టుమాస్టరుకు అమిలంకుచేయగ ఇన్స్పెక్టరువిచారణచేసియుండెనని దోషమునకై అటప్పాలవానుగూడ తొలగించబడినాడు-

డాక్టరు

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యీ క్రిందిమందులు యీక్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

ఆరోగ్యసుధ
సమస్తరోగసవాయివ్యాధులకు 60 మా॥ 4-0-0

స్త్రీసుధ
స్త్రీలసమస్తగర్భాశయవ్యాధులకు60మా॥8-0-0

ఆనందసుధ
బలహీనత సమస్తవ్యాధులకు 8 ఔ॥ 2-8-0

ప్రదరామృతము
స్త్రీల శ్వేతరక్త ప్రదరములకు 60 మా॥ 4-0-0

ప్రమేహసుధ
సమస్త శుక్లనష్టములకు 60 మా॥4-0-0

రత్నసుధ
చర్మవ్యాధులకు రక్తనాళములకు 60మా॥ 4-0-0

దివ్యసుధ
గర్భిణీస్త్రీల సమస్తవ్యాధులకు 60మా॥ 4-0-0

నర్వసుధ
ముష్టిమైథునమునరములబలహీనతకు60మా 10 00

సర్వామృతము
పాండువు,మధుమేహం మొ॥వానికి60మా4-0-0

సుధానిధి
దగ్గు, ఆయాసము, క్షయలకు 60 మా॥ 4-0-0

బాలసుధ
బాలురజ్వరము,అజీర్ణము మొ॥వానికి60మా 1 0 0

దివ్యామృతము
కీళ్లనొప్పులు మొ॥సమస్తవ్యాధులకు60మా॥4-0-0

జ్వరసుధ
సమస్తజ్వరములకు 100 మా॥ 5-0-0

విషమ జ్వరసుధ
చలిజ్వరము మొ॥ వానికి 60 మా॥ 5-0-0

అజీర్ణసుధ
సమస్త అజీర్ణములకు 100 మా॥ 6-0-0

ఇంకను శాస్త్రీయములగు సమస్తాయుర్వేదౌషధములును ఆత్మోపయోగకరములగు వైద్యగ్రంథములునుగలవు కేటాగులు ఉచితము

స్థాపితము 1921

REGD TRADE MARK PATANGAY BROS HYDERABAD DN

ఈగుర్తుమీాకు దారి చూపును

మీా పిల్లలకు ప్రత్యేకముగా

తయారుచేయబడిన కొత్తఫ్యాషన్ బట్టలను కొనండి

తమరు మిక్కిలి అందమై ఎల్లప్పుడు సరిపోవు స్టైలులలో కుట్టి తయారుగాయున్న దుస్తులు చౌకధరలలో కావలసియున్న యీగుర్తును మీాకు మార్గదర్శిగా యుంచుకొనుడు ఈగుర్తు మావద్దదొరుకు కోట్లు, సూట్లు, షర్టు, షేర్వాని, ఆడపిల్లల ఫ్రాకులు, బ్లౌజులు, మరియు అన్నివిధములైన హోజరి సామానులు పిల్లలదుస్తులు మొదలగువాటి అన్నిటిమీాద యుండును అంతేగాక బట్టలయొక్క నమ్మకమునకు జమానతుగా యుండగలదు మోసమునుండి రక్షించుకొనుటకు దుకాణములో ప్రవేశించుటకుముందు "పతంగేబ్రదర్సు" పేరుచూడండి.

ఏజంట్లకుమంచికమీషన్ ఇవ్వబడును వివరములకు వ్రాయుడు —

పతంగేబ్రదర్సు

ఇతరస్థలాల శాఖలు: సికింద్రాబాదు, వరంగల్లు, ఔరంగాబాదు

పతంగే బ్రదర్సు
ప్రధానకార్యాలయము ఢిల్లీదర్వాజరోడ్డు
శాఖ — సాగారుజంగు బిల్డింగుమరియు
సుల్తానుబజారు హైదరాబాదు-దక్కన్

కిర్లోస్కర్

కొత్త కల్యాన్ డికార్టికేటరు ఉపయోగించువారలకు తృప్తికరమగు లాభములు వర్షస్తుతవు పోటీదినాలలో రాగలవు-

కల్యాన్ డికార్టికేటరు

సులభమైన నమూనా
శ్రేష్టమైనమరలు
గంటకు 80 సంచులు పొట్టుతీయును

ఒక కేటలాగుకొరకు వ్రాయుండి

తయారీదారులు
కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్
కిర్లోస్కర్‌వాడి

పాట్ని అండుకోలిమిటెడ్ — ఆక్స్‌ఫర్డ్ స్ట్రీటు సికింద్రాబాదు
కె.వి ఆలూర్కర్ అండుకో — గుల్బర్గా

వీర్యస్తంభనరసాయనము

5 గంటలువీర్యమునిల్పును

తెలంగాణాలోని ఔషధాలయమందు, వీర్యనష్టముచే భ్రుమనత్వము తగ్గినవారు వనయౌవనంగుతైశ్వర్యయుతులై కామభోగమనుభవించుటకు పెట్టినది పేరు 26 సంవత్సరములనుండి ... రసజ్ఞులు, శాస్త్రజ్ఞులు, జర్మని వైద్యచేత పరిమాపబడి ధరిరా యనిపించుకొని గొప్పపేరుప్రఖ్యాతినిపొందినది ... 40 దినములకు ... రు 5 0-0 ... రు 0-8-0 ... జవాబుకు బిళ్ళలు పంపవలెను

డాక్టర్ రత్నం అండ్ సన్స్ మెడికల్‌హాల్, 252 బి మలకపేట, హైదరాబాదు

గోలకొండపత్రిక

వృషనామ సం॥ర మార్గశిర బ॥ ౮

గురువారము

పార్లమెంటులో ఇండియా ముచ్చట

అప్పుడప్పుడు ఇంగ్లాండులోని పార్లమెంటులో హిందూస్థానం ముచ్చట చర్చకువస్తూ ఉంటుంది. పార్లమెంటులో రెండుశాఖలున్నవి. ఒకటిదొరలసభ (లార్డులసభ) రెండవది ప్రజాసభ (కామన్లసభ.) దొరలసభ నామమాత్రము దే. అందుచేత కామన్లసభకే సర్వాధికారమున్నది. అట్టికామన్లసభలో ఇంచుమించు ౬౦౦ మంది సభ్యులుందురు. ఇంతమందిసభ్యులున్నను పూర్వమునుండి నేటివరకు పార్లమెంటులో ఇండియా ముచ్చటవస్తే అదెవరికిన్నీ కాటట్టదు. మనమేమో అక్కడపార్లమెంటులో మన విషయం ఏమైనాచర్చకువస్తే ఎంతో శ్రద్ధతో, ఎంతోఆత్రముతో చదువుకొంటాము. మనగతి మనఅదృష్టం ఏవిధంగాపరిష్కారమౌతుందో అని తొందరపడుతాము. కానిలో గుట్టు పెరుమాళ్ల కెరుక అన్నట్లుగా పార్లమెంటులో మనచర్చలు వచ్చేవరకు ౬౦౦ మందిలో ౧౦౦లేక ౫౦మంది మాత్రమే మిగిలిపోయి యుంటారు. ఇంతటిస్వల్పసంఖ్యలోనే ఒకచిన్న అంతర్నాటిక సిద్ధమౌతుంది. ఒకరుఅడిగేవారు. ఒకరుసమాధానముచెప్పేవారు. ఒకరు ఘాటుగా విమర్శించేవారు. ఒకరుశాంతిపరిచేవారు. మరొకరుకన్నీరుతుడిచేవారు. ఇండియాపక్షంగాఘాటుగామాట్లాడేవారిని, కన్నీరు విడిచేవారిని మనము చాలాప్రేమతో చూచుట సహజమే. వారికి ప్రభుత్వపక్షంనుండి యేదో తిరుమంత్రోపదేశమువంటి మంచిమంచి ముద్దయిన శబ్దాలతోకూడిన వాక్యాలతోజవాబు చెప్పబడును. అంతటితో నాటకము సమాప్తి అగును-

రెండువారాలక్రిందట పార్లమెంటు సభ సమావేశమయ్యెను. ఆసందర్భములో మేక్ గవర్ అనువారు ఇండియాకు అట్లాంటిక్ సముద్ర వాగ్దాన పత్రము (ఛార్టరు)వర్తించకుండా చర్చిల్ మంత్రిగారు చేసివేసిరనియు అందుచేత ఈ అట్లాంటిక్ పత్రము అతిగర్హ్యమైన మోసకృత్యము అనియు హిట్లరుఆక్రమించు కొన్న రాజ్యాలకుమాత్రమే అదివర్తించుచో పూర్వంలో ఇంగ్లీషువారు ఆక్రమించుకొన్న దేశాలకువర్తించకుండాఉండేదానికేమి అర్థమనియు చాలా ఘాటుగా ఉపన్యాసంచేసినారు.

దాని ప్రత్యుత్తరముగా ఈడెన్‌గారిట్లన్నారు. "హిట్లరురాజ్యానికి మాప్రభుత్వానికి చాలాభేదమున్నది. ఇండియాలో తెల్లవారేపిడికెడో యున్నారు. దేశీయసంస్థానాలలోనికి బ్రిటిషిండియానుండిజనులు యెందుకుపోరు? హిందూస్థానీలు ఇతర హిందూస్థానీల పరిపాలనను పసందుచేయరు" ఈడెన్‌గారియీవాదమును ఇదివరకేపాఠకులు తెలిసికొనియున్నారు. బ్రిటిషువారి పరిపాలనలో ఎన్ని మంచి విషయములున్న వనుటలో సందేహములేదు. ఆమంచివిషయములనన్నిటిని ఇప్పుడు ఒకపట్టికగా కూర్చిసిద్ధముచేయవలసిన అవసరములేదు. బ్రిటిషుజాతి సామ్యమైగొప్పనాగరికత చెందినజాతి. వ్యాపారములో వారినిమించిన వారులేరు. వారిదే ప్రపంచములో అగ్రసామ్రాజ్యము. సూర్యుడస్తమించని సామ్రాజ్యమువారిదే. ఇన్ని ఉండినను భారతీయులుస్వాతంత్ర్యమునుకోరుచున్నారు. అదిసహజమే. "ఉత్తమపరిపాలనము సొంతప్రభుత్వానికి సాటిరాదు" అని ఇంగ్లీషుభాషలోనే ఒకరాజకీయ న్యాయసూక్తి కలదు.

ఈడెన్‌గారు చెప్పినసమాధానములో ఒకటివిచిత్రముగాఉన్నది. "ఇంగ్లీషువారి ప్రభుత్వము ఇండియాలో సహింపరానిదైతే వందలకొలదిగా ఉండేదేశీ రాజ్యాలలోనికి బ్రిటిషిండియాప్రజలు ఎందుకు వలసపోలేదని వారు ప్రశ్నించుచు హిందూస్థానీలు తమసోదర హిందూస్థానీల పరిపాలనను కోరేవారుకారు" అని తెలిపినారు. మనదేశీయులు ఆమాటయెన్నడునుఅనలేదు. పైగా వైస్రాయిబహద్దరుగారిమంత్రిసభలో అందరును మావారే ఉండవలెనని కోరుచువచ్చినారు. సైన్యశాఖమాఅధీనములో ఉండవలెనని అన్నారు. ఉద్యోగాలన్నింటిలో మావారేఉండవలెనని ఆందోళనము చేయుచువచ్చినారు. ఇదిబ్రిటిషిండియాముచ్చట. మరిదేశీసంస్థానాలలో మంచిప్రభుత్వములేనందున బ్రిటిషిండియానుండి జనులు అక్కడికిపోవుట కిష్టపడరని ఈడెన్‌గారు సూచించియున్నారు. కొన్ని దేశీసంస్థానాలలో కొంతవరకు ఇదిసత్యమే కావచ్చును. మరికొన్ని దేశీ సంస్థానాలలోనిఅభివృద్ధి బ్రిటిషిండియాకన్నచాలా ఎక్కువగాఉన్నది. ఎట్లనగా బ్రిటిషిండియాలో లేనిబాధ్యతాయుత ప్రభుత్వముఒకచిన్న మూడులక్షలఆదాయంకల ఔంధు సంస్థానములో ఏర్పాటైనది. బ్రిటిషిండియాలో నూటకి ౧౨ వరకు విద్యావంతులున్నారు. కానియీక్రిందిసంస్థానాలలో విద్యావ్యాప్తి యిట్లున్నది

తిరువాన్కూరులో ప్రతిశతి ౪౭

కొచ్చినులో ,, ౩౫

మైసూరులో ,, ౧౩

జనులు గుంపులుగుంపులుగా దేశీసంస్థానాలలోనికి ఎందుకుపోరు? అని ఈడెన్‌గారు ప్రశ్నించినారు. పోరనిచెప్పుటకేమి ఆధారాలుకలవు.? ఏమిన్నీ లేవు! జనసంఖ్య ఎప్పటికిని మారుచుండును. దేశీసంస్థానాలవారు బ్రిటిషిండియాకువెళ్ళి నివసించుచున్నారు. బ్రిటిషిండియావారు దేశీసంస్థానాలలో వెళ్ళినివసించుచున్నారు- ఎవరెవరికెట్టి అనుకూలముండునో దానిని బట్టి జనుల వలసలు జరుగుచుండును ఇతరసంస్థానాల ముచ్చటయేమో కాని మాహైదరాబాదు సంస్థానం ముచ్చటను గమనించండి. ఈ ౩౦ ఏండ్లకాలములో ఒక్క వరంగల్లుజిల్లాలో మాత్రమే ఇంచుమించు మూడు నాలుగు లక్షల మందివ్యవసాయకులు కృష్ణా,గుంటూరు జిల్లాలనుండివచ్చి చేరుకున్నారు. మారాష్ట్రంలో ఉద్యోగాలకుగాను పంజాబ్, బిహారు, అయోధ్యా, ఆగ్రాపరగణాలు, మద్రాసు,బొంబాయిసూబాలనుండిఏటేట వేలకొలది కాకున్న నూవందలకొలది వచ్చుచున్నారు. మారాష్ట్రమువారు యిట్టిసూబాలకు ఏటేటపట్టుమని పదిమందిఅయినా వెళ్లినారా? బయటినుండివచ్చినవారు ఊరకవస్తారా మరి? వారిలోకొందరు సరిహద్దులోనే ముల్కీసనదులను సంపాదించుకొనిపత్తురు. వ్యాపారార్థం మారాష్ట్రానికివచ్చి కోట్లకొలదిగా సంపాదించుకొనిపోవుచుండు వర్తకులు, మార్వాడీలు, మైమనులు, భోరాలు, లబ్బేలు, వడ్డీ వ్యాపారంలో అగ్రస్థానం వహించిన పఠానులువీరందరును ఈ రాష్ట్రమువారుకారు కదా. ఒకహిందూస్థానము నుండియే కాదు. అరేబియా ఆఫ్రికానుండికూడా మారాష్ట్రానికి వందలుకాదు వేలవచ్చినారు. అరబ్బులజమీయతు మారాష్ట్రములో ఉన్నది. సిద్ధీరిసాలా మారాష్ట్రములో నేడున్నది. ఈరెండురిసాలాలు బహుశా మరియే యితరరాష్ట్రములోను లేకుండవచ్చును. ఈ యంశాలన్ని గమనించి చూచితే దేశీసంస్థానాలలోనికిఇతరప్రాంతాలవారు తండోపతండాలుగా పోరని చెప్పజాలముకదా!

ఒరిస్సారాష్ట్రములోని కొన్నిచిన్న సంస్థానాలనుండి ఒక లక్ష వరకు జనులు అచ్చటి దౌర్జన్యాలనుసహించలేక బ్రిటిషిండియాలోనికి వలసపోయి యుండిరని రెండేండ్లక్రిందట విన్నసంగతి నిజమే. అదేవిధముగా ఇదేసంవత్సరము బెంగాలులోని అల్లరులలో ఘోరాలకు తట్టుకొనలేక వేనవేల జనులు టిప్పరాసంస్థానానికి వలసపోయిరనియు, టిప్పరా మహారాజుగారు వారికి సర్వసౌకర్యాలిచ్చి రక్షించిరనియు వచ్చిన వార్తలున్నూ నిజమేకదా! కావున దేశీసంస్థానాలు ఘోరమైన భయంకరస్థలాలు ఏమాత్రమున్నూ కానేరవని యీయంశాలు సిద్ధపరచుచున్నవి. పైగా యీ దేశీసంస్థానాలు మాత్రము ఏమైనా స్వతంత్ర రాజ్యాలా? కావు. అవి బ్రిటిషు సామ్రాజ్యశక్తికి (Paramount Power) సంపూర్ణముగా లోబడి వారిచెప్పు చేతలలో నుండునట్టివను సంగతి మరిచిపోగూడదు. దేశీయ సంస్థానాలలో లోపముంటే దుష్ట పరిపాలన ఉంటే దానినిసవరించే భారము మాది అని రిప్పను కాలము నుండియు మంటో, కర్జను కాలము నుండియు బ్రిటిషు ప్రభుత్వమువారు ధారాళముగా ప్రకటించుచూవచ్చిరి. పైగా ఇర్విన్ ప్రభువుగారు వెళ్ళిపొయ్యేవారములో మ. ఘ. వ. నిజాంగారికి పంపిన శ్రీముఖములోను అదేమాట అన్నారు. ఇదేసంవత్సరములోనే మన ప్రస్తుత వైస్రాయి బహద్దరుగారగు లార్డు లిన్‌లిత్గోగారున్నూ అదే ముచ్చటను ఎన్నిరీతుల చెప్పియున్నారు.

ఎట్లైతేనేమికాని పార్లమెంటులో జరిగిన చర్చాఫలితమేమిటంటే మేక్ గవర్‌గారు అట్లాంటికు పత్రాన్ని ఖండించుచు మాట్లాడినచర్చను వోటుకుపెట్టగా ఏమి తేలిందంటే ౩౨౬ మంది వ్యతిరేకము,గాను ఇద్దరే ఇద్దరు మాత్రమే అతనికి అనుకూలముగాను తమ ఛందకములిచ్చినారు. దానివలన ఇండియా సమస్యలపై యెంతటి సానుభూతి పార్లమెంటులో ఉన్నదో

స్థానిక వార్తలు

బాలాఘాటువద్ద—పాపులోపనివారుసమ్మెకట్టియుండిరి. ఇప్పుడు సమ్మెముగిసినది. శేఖ్ అబ్దుల్ ఫసియగారు ఫతెఉల్లాఖాన్‌గారితో మాట్లాడి వివాదమును పరిష్కరించినారు. పనివారుపనిలో చేరినట్లుఖానుగారు ఆదేశించినారు,

... ...

జాల్నాఅలో ఈసంవత్సరంబ్రతిహాదుల్ ముస్లిమీనువారి వార్షికసభజరుగును. దానికి అధ్యక్షులుగా నవాబుబహద్దరుయారుజంగు గారిఎన్నుకొన్నారు,

... ...

రా. బ. డాక్టరుమధురాదాసు అను పంజాబు నాయకులు మొన్నశనివారం హైదరాబాదుకువచ్చినారు.

... ...

ఖాన్‌బహద్దర్.బి. ఖురేషీగారు సికింద్రాబాదు అడిషనల్ జడ్జిగా ఏర్పాటైనారు. ౧౮జనవరినాడు ఉద్యోగములోచేరుదురు

... ...

రహమతుల్లాఖాన్ అను ఒక సైనికభటుడు హైదరాబాదు సిమినల్ కోర్టున్యాయాధికారి [నాళ్గవనాజిం]అయిన స.మహమ్మద్ మొయినుద్దీన్‌ఖాన్‌గారిని చెప్పుతో కొట్టియుండెను. కారణమేమనగా నిందితుడు తనతల్లిపై ఒకకేసుపెట్టెను దానిలో తల్లిపక్షముగాపైన్యాయాధికారి తీర్పుచెప్పెను, అందుపైనిందితునికి కోపమువచ్చి న్యాయాధికారి తనకోర్టుకు [గదిలో] కూర్చునియుండగా అందుమారి తేనుచెప్పతో వారిని కొట్టియుండెను. ఈకేసువిచారణ అయిదవనాజిం[అయిదవసిటీమెజిస్ట్రేటు]న్యాయస్థానములోజరిగెను. నిందితునికి రెండేండ్ల కఠినజైలుశిక్ష విధింపబడెను.

... ...

హీరాలాల్ కోటీచాఅను రాజకీయ ఖైదీ హైదరాబాదు సెంట్రల్ జైలులో అనారోగ్యముతో బాధపడుచున్నారు. వారిని చూచుటకు అతనిసోదరుడువచ్చియున్నాడు.

... ...

మనము గ్రహించుకో గలుగుదుము అట్లాంటికు ఛార్టరు ఇండియాకు వర్తించదు అని ముమ్మాటికి స్థిరపడింది— కాని బ్రిటిషువారి స్వభావాన్ని బట్టి వారిలోమార్పు తప్పకుండా కలుగుతుందనియు ఇండియాపట్లవారు సుముఖులు కాగలరనియు ఆశ మాత్రము ఉన్నది.

సవరణ

ఒకవార్తను మావరంగల్ విలేఖరుడు పంపగా ౮—౧౧—౧౯౪౧నాటి పత్రికలో విలేఖరి వ్రాతనువిశ్వసించి ప్రకటించియుంటిమి అందువాక్యము వ్రాయబడియుండెను. "మరియూ రెండుమూడుకోజాలనుండి (సుమారు ౧౮౦) మంది హిందువులకు వారంటు అయినదని, కేసులుకూడా తీసుకొనిరని ప్రబలమైన వదంతులు బయలుదేరినవి"

ఇంతవరకును అట్టిఅరెస్టులు కాలేదని మాకు తెలిసినందున పైవార్తలో సత్యములేదని స్పష్టమగుచున్నది. విలేఖరులుఇష్టమువచ్చినట్లుగా బాధ్యతయెరుగకుండా వార్తలను పంపగూడదనియు, వినుకరివార్తలను, వదంతులను, నిందావాక్యములను, పరస్పరద్వేషములుగలిగించు ముచ్చట్లను వ్రాసి పంపగూడదని మేమెన్ని యోమారులు పత్రికాముఖముగా తెలిపియుయున్నాము-మరియు విలేఖరినియమావళిని ముద్రించియుంటిమి. మావిలేఖరులకు కోరవచ్చినవెల్ల వాటినిపంపినాము. అట్లుండినను విలేఖరులు తీవ్రమైనవ్రాతల వ్యాఖ్యలను తమవార్తలలోచేర్చిపంపుదురు- మేముఅట్టి వ్రాతలలోని అసంగతములను అతిశయోక్తులను కొట్టివేసి ప్రకటించుచున్నది విలేఖరులందరును ఎరిగియేయున్నారు. అవకాశములభించినప్పుడెల్ల విలేఖరులకు ఈయంశములను మునుపు సూచించియున్నాము-మేము కంటకత్వ తీసుకొని అట్టివాక్యాలను కొట్టివేయుచుండినను కొన్నిసమయములలో పొరబడుట. మానవసంభవించును-"ప్రమాదోధీమతామపి"

మా వరంగల్ విలేఖరుని శ్రీయుదావ్యాత వాక్యమట్టిదే-తర్వాతనైనను విలేఖరుడు దానిలోయాథార్థ్యములేదని వ్రాయకపోయెను-అందుచేత మేమిప్పుడు ఆవార్త నిరాధారమైనదని ప్రకటించుచున్నాము-ఇకముందు ఇట్టివ్రాతలను వ్రాసి మావిలేఖరులు మమ్ముల చిక్కులలోపడవేయక ఈప్రతికకు కీర్తి తెచ్చి [illegible] మావిలేఖరు [illegible] దుదురుగాక-

దేవినిజాతిపశువులను ఢిల్లీయందు మనరాష్ట్రమువారు ప్రదర్శించి బహుమతులు పొందగలిగిరి. అఖిలభారతపశు ప్రదర్శనకర్తమువారుదక్షిణప్రాంతమునకు అనుకూలముగా నుండుటకును చాలామంది ఇచ్చటి అన్నిజాతులమంచిపశువులను ప్రదర్శించుటకు అవకాశముండునట్లును బెంగళూరియందు ౧౯౪౨ఫిబ్రవరి- జనవరినెల ౧౬వతేదీ మొదలు ౨౦వతేదీవరకు ఒకప్రదర్శనము జరుపనిశ్చయించియున్నారు. భారతదేశములోని పశుసంరక్షణాభివృద్ధిని తెలుసుకొనుటకు మనదక్షిణప్రాంత్యపువారును తోడ్పడుటకు ఇది ఒక అనుకూలతయైయున్నది- ప్రదర్శనమునకువచ్చు పశువులకు ౪ దినములకరకు మైసూరు ప్రభుత్వమువారు మేతయివ్వబడును. పశువులకు రానుపోనుఅగు చార్జీలలో ౧/౧౦ భాగము మాత్రము తీసుకొనబడును. నిజాము రాజ్యములోని అన్నిజాతులపశువులకెల్ల ప్రాముఖ్యగుణలక్షణములు యీదిగువజాతులలో కనుగొనగలము.

౧,దేవినిజాతి. ౨.కృష్ణానది ప్రాంత్యపుజాతి. మరియు ఒంగోలుజాతి, ౩, క్షీరజాతి. ౪.నాగపూరి మరియు,మరాటీగేదెలు,

ఇట్లు ముఖ్యగుణలక్షణములుగలపశువులు[ఆంబోతుఎద్దులు, పాలిచ్చుఆవులు, పెయ్యదూడలు కోడెలగలు]గలవారితమ పశువులను బెంగళూరియందుజరుగనున్న యీ పశుప్రదర్శనమునందు ప్రవేశపెట్ట నుద్దేశించిన ప్రయాణపుసాయముల కొరకు తక్షణమే పశువైద్యశాఖయొక్క నాజిం గారికి వ్రాసుకొనవలెను. ప్రదర్శనమునందు ప్రవేశపెట్టగోరెడి పశువులను ముందుగా పరీక్షించి ప్రాముఖ్యగుణములుగల మంచిపశువులను మాత్రమువారు ఎన్నుకొందురు. ఈవిషయముపైయింకను వివరములుకోరువారు నాజింగారికి వ్రాసుకొనవచ్చును,

... ...

నబ్రయార్జంగు బ॥ గారు వెల్లూరుజైలులో ఉన్న భాస్కరరావు కృష్ణకర్తయను ముస్లీంగారితో కలియుటకై మద్రాసుప్రభుత్వమువారి సెలవును కోరగా అతనికి సెలవిచ్చుటలేదని నిరాకరించినారు.

... ...

మహంతుపూరణ్ దాస్, ముకుందాస్, పూనంచంద్ శ్రీనివాస్ ధూత్ అను వల్లుడమైస్తులు సంఘీ నేపాసమావేశమువిషయములో హిందువులపక్షాన నాయకులైనవారు తొందరగా ప్రయత్నాలుచేయవలెనని చెప్పచు యం.నరసింగరావు కాశీనాథరావు హనుమంతరావుగారిలు పూర్వము మాటామంతీచేసియుప్పుడెందుకు కోరుమాసుకొనిరున్నారోఅని ఆశ్చర్యాన్ని ప్రకటించుచు ఉర్దూపత్రికలలో ప్రకటించినారు.

... ...

సికింద్రాబాదుకచ్చేరీలు క్రిస్మస్‌కు గాను ౨౪ డిసెంబరునుండి ౧జనవరివరకు మూసియుంచబడును.

... ...

౨౫ డిసెంబరునాడు స్వామి శ్రద్ధానందగారి వార్షికోత్సవము రాష్ట్రమంతటను కావింపబడును. ఆనాడు సభ ఎచ్చేసి స్వామిగారి జీవితమునుగురించి మాట్లాడుదురు చందాలు ప్రోగుచేయుదురు.

... ...

౫డిసెంబరునాడు అంగ్రమహాసభవారి శాఖలలో నిర్బంధితులదినము కావింపబడెను, నిర్బంధితులను వదలివేయవలెనని ప్రభుత్వమహామాన్యులకు మహజర్లు పంపుకొనబడినవి.

ఆర్యసమాజమువారు ఒక హైస్కూలును ఇతరపాఠశాలలను కన్యాపాఠశాలలను నడుపుచున్నారనియు రాష్ట్రములో౨౫ శాఖలేర్పాటుచేసినారనియు వారికి నెలకు ౧౫౦౦ రూపాయలకుపైగా ఖర్చుఅగుచున్నదనియు అందుచేత అభిమానులందరును ౨౫౦౦౦రూ ప్రోగుచేయవలెననియు పండితనరేంద్రజీగారు ప్రకటించినారు.

... ...

యుద్ధసహాయము హైదరాబాదు రాష్ట్రములో ౧౩-౧౧-౪౧నాటివరకు జరిగినవివరణ మేమనగా పైతేదీవరకువసూళ్లు ౫౬౦౪౦౬ పాలీలు

౩౫౬౬౧౪ల్లార్లు

సంకీర్ణచందాలు పైతేదీవరకు౭౯౬౨౩

౧౪౪౬౪

అటుకరావ్యక్తులిచ్చిన మొత్తం

మెదకునుండి	౧౭౬
నిజామాబాదుసాహుకార్లు	౧౦౦౦
సర్సాగోడుగారు	౧౦౦
బీదరు	౩౦౧
అమరచింతసోమభూపాల్ గారు	౨౧౧
ఫఖ్రుల్ ముల్కాగారు	౨౦౦౦
గుల్బర్గా	౫౦౧౦
స్త్రీలకమిటీ	౧౩౩౬
బీదు	౬౪౧

ఇంకాయితలకూడా చిన్నపెద్ద మొత్తాలిచ్చినారు.

... ...

...కంభమేళకు గాను అలహాబాదు ప్రయాగ కుపో వు వారికి ఈ సంవత్సరం చాలా కష్టంకాబోతుంది యుద్ధం మూలాన రైలుడబ్బాలు దొరకవు, దీనా అనేకట్టేషనులలో మధ్య నిలిగిపోవలసివచ్చును రైలు చార్జీలు కూడా ఎక్కువ చేయబోవుచున్నారు, పాపులవారిదలచుకున్న వారు ఈ కష్టాలను గమనించి తమ ప్రయాణాన్ని ఉపసంహరించుకోవడం మేలు

హైద్రాబాదు రెడ్డిహాస్టలులో యాదవయువ జనసంఘంవారు ౧౪ డిసెంబరు ఆదివారము సాయంత్రము ౬ గంటలనుండి రాజాబహద్దరు వెంకటరామారెడ్డి గారియాజమాన్యంలో గీతాజయంతి చేయుచున్నారు హిందీలోను తెలుగులోను ఉపన్యాసాలుజరుగును ప డితో వతేంద్ర గారు, శివ కల్లభగారు, శ్రీ రామానుజస్వామిగారు, మరియు ప్రతాపరెడ్డిగారు మాట్లాడుచున్నారు

•••   •••

హైద్రాబాదు మహామాత్యులగు నవాబు ఛతారీగారు ౬ బహమాన్ నాడు హైద్రాబాదుకు వాపసువచ్చినారు గౌ॥ ఆలీయార్జంగు బహద్దరుగారు ఢిల్లీనుండి తిరిగివచ్చినారు నళ్ నవద్యార్ జంగుగారు మహామాత్యుల వెంట వెళ్ళియుండిరి- వారు ను తిరిగివచ్చినారు

౧౦ బహమన్ నాడు సాయంత్రము ౬-౪౫ గం॥ కు గౌ॥ సయ్యదు అబ్దుల్ జాపుంత్రిగారు ఉర్దూ హైదరాబాదు రేడియోలో విధ్యానిషేధము గురించి ఉపన్యాసం యిస్తున్నారు

అఖిలభారత ప్రాచ్యమహాసభయొక్క ౧౧వ సమావేశము హైద్రాబాదులో ౨౦ డిసెంబరు నుండి ౨౨ డిసెంబరువరకు జరుగును హిస్టరీశాఖ ౧౯ డిసెంబరునుండి ౨౨వరకు జరుగును ౨౦,౨౧ నాడు ప్రొద్దున ౯ గంటలకు సభా ప్రారంభము, ౨౨ నాడు ౧౦ గంటలకు ప్రారంభ మగును, ...

సర్ అబ్దుల్ మజీదు గారు పూర్వ కచ్ఛతలాధి కారుగారు హైద్రాబాదుకు ఆదివారము నాడు వచ్చిరి- వారు ప్రభుత్వాతిథిగా ఉండి వారు వారి స్వగ్రామ విశాంనారుమాట్లాడుటకై పిలిపించి యుండిరి

ఇటీవిషయములో కాయస్థసంఘమువా రొకప్రకటనచేసినారు శ్రీమాన్ ధి సమాఖ్యకము ఆలగొప్పఉత్తమనీతిలోధాలిని యూ దానినిహిందు వులు గౌరవించవలెనని యు వారియందరాన్ని లోగొట్టుకొని కూడదనియు బ్యారిస్టర్ అక్బరలీ గారు మాచింది విషయంలాగున్నదనియు అదే విధంగా తమ సంఘాధ్యక్షులైన రాజామహబూబ్ కరణ్ గారు ఇంతలోవివిధసంస్థల నాయకులను పిలిపించి వారికి ప్రోత్సాహము కలిగించుచున్నారనియు కాయస్థసభవారు ప్రకటించినారు

రఫీఅహ్మద్ కిద్వాయ్‌గారి విడుదల

౬వ డిసెంబరునాడు సాయంకాలం సంయుక్తరాష్ట్రపూర్వమంత్రి కిద్వాయ్ గారు గోరఖ్ పూరుడ్ష్ట్రిక్టు జైలునుండి విడుదలబడిరి

ఒకరితో విలేఖులుచ్చటించిరి-"నను ప్రభుత్వము జైలులో ఎందుకుంచినదో తెలియదు కనపార పాటుతెలుసుకొని పశ్చాత్తాపపడుచు నన్ను విడిచినదనుకొందును

నాఅభిప్రాయాలు మారలేదు. అనియూసంక ట్సరకాలములో మరింత పటిష్ఠము అయినవి-మన విదేశప్రభువుల అధికార కాంక్ష యటపటవలెనని మన ఆత్మగౌరవం బోధించుచున్నది

సంస్కరణ వివాహము

కృష, మార్గ బ ౧ సికింద్రాబాదు రీజెంటల్ బజారు కాళికాలయమునందు బ్రా॥ రామ్డ్లో విల వెంకయాచార్యుల గారి తృతీయపుత్రుండగు చి వెంకటాచారికి బలవదప్తి సొంబయ్యగారి ద్వితీయపుత్రికయగు చి సౌ, లక్ష్మమ్మను యిచ్చి బ్రా॥ రామ్డోలిల రామచారిగారు కన్యా దానముచేసిరి- ఈవివాహమునకు కాళికాలయమంతయు! పచ్చని తోరణములతో, విశ్వబ్రాహ్మణ సంస్కరణవివాహమను విశాలాక్షరములతో వ్రాయబడిన పతాకముచే నలంకరింపబడెను-

---

గుడ్డివారిచికిత్స రా॥ ప్రతాపగిర్జి గారిబంగ్లలో ప్రారంభమైనది డాక్టరు మధురాదాసుగారు తమచికిత్సను ప్రారంభించినారు మొదటిదినము ౫౦ స్త్రీలకుపైగావచ్చియుండిరి రాష్ట్రములోని దూరదూరముపల్లెలలోనుండికూడా గుడ్డివారు చికిత్సకై వచ్చియున్నారు

గతవారం హిందూనాయకులనుఁ/ప్రశ్నించుండ్, ఒకమహంతుమరియుద్దగమార్యాదీలు, స్నేహసంధిసమాఖ్యనము గురించి పత్రికాప్రకటనలు చేసియుండిరి- అందుకై మాధవరావుబల్కీ అనువారిట్లు రయ్యత్ పత్రికలో ఆక్షేపించినారు

